మిషన్ భగీరథ జిల్లా ఎస్ఈగా వెంకటర్‌రెడ్డి

కలెక్టర్‌కు పూలమొక్కను అందిస్తున్న దృశ్యం

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: మిషన్ భగీరథ జిల్లా నూతన సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ)గా పి.వెంకటర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. కాగా మహబూబ్‌నగర్ జిల్లా గ్రిడ్ ఈఈగా విధులు నిర్వహించిన వెంకటరెడ్డి పదోన్నతి పొంది జిల్లాకు ఎస్‌గా విచ్చేశారు. గతంలో ఇక్కడ ఎస్‌గా పనిచేసిన శ్రీనివాసచారి పదవీ విరమణ పొందారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్ధిపేట
వార్త

బహుజన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ : సిఎం రేవంత్‌రెడ్డి

నారాయణఖేడ్, ఏప్రిల్ 2ప్రభాతవార్త: నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన గౌడ్ అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజీవ రెడ్డి, లక్ష్మీకాంతరావు ఆ యోధుడి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. వందల ఏళ్ల కిందటే రాజకీయ, సామాజిక సమానత్వానికి సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాటాలను నడిపిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని వారు గుర్తు చేశారు.

పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు

మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

పేదల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలి

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

మునిపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: పేదల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ అన్నారు. బుధవారం సంగారెడ్డిజిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్‌లో ఏర్పాటు చేసిన అందోల్ నియోజకవర్గ స్థాయి ఈద్ మిలాప్ కార్యక్రమాని మంత్రి ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. రంజాన్ మాసంలో చేసిన ఉపావాసదీక్షలు దాతృత్వం, సేవ నిరతికి నిదర్శనమని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా ఒకే విదేకపైకి ఆహ్వానించడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉంటుందన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, నాయకులు రాంరెడ్డి, దుర్గయ్య, అసద్ పటేల్, సతీష్, సుధాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటలక్ష్మారెడ్డి, నరేందర్ గౌడ్, గౌసోద్దిన్, విజయ్‌కుమార్ మక్సుద్‌పటేల్, శంకరయ్య, సంగమేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, టీజీ ఐసీసీ చైర్మన్

సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 2, ప్రభాతవార్త : తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీని చేపట్టిందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీలోని 28వ వార్డులో సన్న బియ్యం పంపిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజీఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ మాధురీలతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో 846 రేషన్‌షాపుల ఉన్నాయని, 3 లక్షల 78వేల రేషన్ కార్డుల ద్వారా 12 లక్షలకు పైగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రోటీన్లతో కూడిన సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈనెల ఒకటి నుంచి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, నాయకులు తోపాజి అనంత కిషన్, కూన సంతోష్ ప్రదీప్, డీలర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం

సన్నబియ్యం పంపిణీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్, డిఎస్ఓ

పంపిణీ చేస్తుందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ రేషన్ దుకాణంలో బుధవారం ఆమె జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజతో కలిసి ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ నెల నుంచి రేషన్‌కార్డులలో పేరు ఉన్న ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ సలీంమియా. రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధి వంగరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు జోగిపేటకు మంత్రి దామోదర్ రాక

జోగిపేట ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీని ప్రారంభించేందుకు జోగిపేటకు గురువారం మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరు కానున్నారని అందోలు ఆర్డీవో పాండు తెలిపారు. ఉదయం 11 గంటలకు జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో ఈ పథకాన్ని ఆయన ఆరంభిస్తారన తెలిపారు.

హుస్నాబాద్ డిపో నుండి అరుణాచలంకు ఆర్టీసి బస్సు

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ఈనెల 12న అరుణాచల గిరి ప్రదక్షణ చేయాలనుకునే భక్తుల కోసం హుస్నాబాద్ నుంచి ఏప్రిల్ 10వ తేదీన ఆర్టీసి సూపర్ లగ్జరీ బస్సును నడిపించనున్నట్లు డిపో మేనేజరు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. అరుణాచలం వెళ్లే బస్సు ఏప్రిల్ 10వ తేదీన సాయంత్రం మొదలై హైదరాబాద్ మీదుగా అరుణాచలంలోని అరుణాచలేశ్వరస్వామి వారి ప్రదక్షణ పూర్తి చేసుకుని 13వ తేదీన అలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం సన్నిధికి వెళ్లి అదేరోజు సాయంత్రం తిరుగు ప్రయాణమౌతుందన్నారు. దర్శనాలకు వెళ్లే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 9959225930, 7382848449, 8790465049 నంబర్లకు సంప్రదించాలన్నారు.

సన్న బియ్యం పంపిణీని అధికారులు పర్యవేక్షించాలి

మెదక్ జిల్లా కలెక్టర్

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీని అధికారులు పర్యవేక్షించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయనే స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. రేషన్‌షాపుల్లో కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క రేషన్ దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవన్న

సన్న బియ్యం పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

ఫిర్యాదులు రాకూడదన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 2,13,820, వారికి ప్రతీ నెల 4430.496 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషిచేయాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు సన్నబియ్యం అమ్మిన వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా కొన్న వారి పైన కూడా కేసు నమోదు చేయడం, కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి అండగా నిలుస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ, పైసల్, సిద్ధిరాములు, మాజీ కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదరిస్తే...సిబ్బంది ఆదమరిచారు

-కెజిబివిలో బాలిక మాయం..ఎస్ఓ నిర్లక్ష్యంపై పోషకుల ఆగ్రహం

పాపన్నపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: అధికారుల నిర్లక్ష్యం అంతా ఇంత కాదు. అధికారుల, సిబ్బంది అలక్ష్యం వల్ల విద్యను అందుకుంటున్న బాలిక అదృశ్యమైన సంఘటన బుధవారం పాపన్నపేటలో కేజీబీవీ పాఠశాలలో వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... బాలసదనం బాలికను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఉన్నత విద్యను అందించేందుకు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతిలో ప్రవేశం కల్పించారు. అందరిని వదిలి విద్యార్థినుల పట్ల తల్లిదండ్రుల్లా కాపాడాల్సిన అధికారులు, సిబ్బంది పాఠశాల నుంచి విద్యార్థి పారిపోయినా పట్టించుకోకుండా వ్యవహరించినందుకు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో విధులు నిర్వహించాల్సి వారు దుమ్మాలు కొడుతున్నారని ఆరోపిస్తున్నారు. పాఠశాలలో ఒకరిరద్దరు తప్ప అందరూ సమయ పాలన పాటించడంలేదని విచారం వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీగోడ ఉన్నా విద్యార్థిని ఉదయం అటెండెన్స్ తీసుకోగానే గల్లంతు అయిందంటే అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కానవస్తోంది. పాఠశాల నుంచి మైనర్ బాలిక మాయం కావడం జిల్లాలో చర్చనీయంశంగా మారింది. విద్యార్థిని మాయం కావడానికి కారకులైన పాఠశాల సిబ్బందిపూ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విధుల నుంచి ఉపాధ్యాయిని తొలగింపు

-డిఈవో వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ

రామచంద్రాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రామచంద్రాపురం మయూరి నగర్‌లోని ఎంపిపిఎస్ పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఈఓ పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న బి.సుజాత ఉదయం 8.45 గంటలైనా హాజరుకాలేదు. సెలవు తీసుకుంటున్నట్లు పైఅధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఉపాధ్యాయిని సుజాత డిసెంబర్ 2024 నుంచి తన స్థానంలో ఓ ప్రైవేటు వ్యక్తిని ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు విద్యాబోధన చేయిస్తోందని డిఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకై గైర్హాజరు కావడం, ప్రైవేటు వ్యక్తిని తన స్థానంలో నియమించుకున్నట్లు దృవీకరించుకుని ఉపాధ్యాయిని సుజాతను విధుల నుంచి తొలిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డిఈఓ ఎస్ వెంకటేశ్వర్లు వివరించారు.

వార్తకు స్పందన

సోసైటీ భవనాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

హవేళిఘనపూర్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: మండల పరిధిలోని ముత్తాయపల్లి సహకార కేంద్రం శిథిలావస్థలో ఉంది. ఈ విషయం గత నెల 12వ తేదీన శిథిలావస్థలో సోసైటీ గోదాం... పట్టించుకోని చైర్మన్ శీర్షికన వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ విషయమై స్పందించిన డిస్టిక్ కో-ఆపరేటివ్ జిల్లా అధికారి కరుణాకర్ బుధవారం సొసైటీ భవనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న సోసైటి భవాన్ని కూల్చివేసి నూతన భవాన్ని నిర్మిస్తామని, అందుకు అవసరమైన నిధులు సహకార సంఘంలో ఉన్నాయని తెలిపారు. భవనానికి సంబంధించిన ప్రణాళికలు సిద్దం చేసుకొని నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఆయనవ వెంట సహకారం సంఘం సీఈవో సాయి, రైతులు నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, కృష్ణగౌడ్, యాదగిరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి కరుణాకర్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు

సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహా స్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మైనర్లకు బైక్‌లు ఇస్తే సమస్యలు తెచ్చుకున్నట్లే

పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలించవద్దు

-మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మైనర్లకు బైక్‌లు ఇస్తే కొత్త సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని, పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలించవద్దని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవవారం మెదక్ జిల్లా పోలీసు కార్యలయంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు సమీపిస్తుడడంతో పిల్లలు బావులలో, చెరువులలో, వాగుల్లో ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వాహన యజమానులపై కేసు నామోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

పిల్లలు మీ సరదా కోసం తలిదండ్రులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చవద్దని అన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలని సూచించారు. వేసవిలో క్రీడా శిక్షణ కేంద్రాలకు పంపి మీ పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంపొంధించాలన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.

సన్న బియ్యం పంపిణీతో పేదలకు మరింత లబ్ధి..

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

హవేళిఘనపూర్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం, హవేలీఘన్పూర్ మండలంలోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, లబ్ధిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. స్వయంగా మీ కుటుంబంలో ఎంతమంది నివాసం ఉంటున్నారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువగల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

వివాహితపై అత్యాచార యత్నం

ప్రతిఘటించడంతో కత్తితో మెడపై దాడి..పరారీలో దుండగుడు

చౌటకూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: పొలంగట్టుపై పని ఉందని చెప్పి ఓ వివాహితను తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడి ప్రతిఘటించడంతో కత్తితో మెడపై దాడిచేసి గాయపర్చిన సంఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం బొమ్మారెడ్డిగూడెంలో బుధవారం జరిగింది. ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం... పుల్‌కల్ మండలం గొంగ్లూర్ తండాకు చెందిన మహిళను మిన్‌పూర్ గిరిజన తండాకు చెందిన జరప్ప సురేష్‌తో 25 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలకు పుట్టిన తర్వాత దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో విడిపోయి ఉన్నారు. అత్తగారి ఇంటి నుంచి వచ్చి పుట్టింట్లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను సాకుతోంది. కూలీ పనులు చేసి కుమార్తెకు వివాహం జరిపించింది. కుమారుడు వినయ్‌తోకలిసి ఉంటూ జీవనం సాగిస్తోంది. బుధవారం ఒక వ్యక్తి పొలంలో పని ఉందని, అందుకు కూలీ రూ. 600 ఇస్తానని చౌటకూరుకు రావాలి పిలిపించారు. ఇద్దరు కలిసి బొమ్మారెడ్డిగూడెం వైపు ప్రయాణించారు. మోటర్ బైక్ మార్గ మధ్యలో అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడగా వివాహిత ప్రతిఘటించడంతో కత్తితో మెడపై దాడిచేసి పరారయ్యాడు. కాగా ఆమె చేసిన అరుపులకు అటుగా ఉన్న రైతులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన ఆమెను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో కోలుకుంటోంది. విషయం తెలుసుకున్న గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న మహిళను పరా మర్శించారు. ఈ మేరకు ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడి మృతి

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తునా చెరువులో పడి నీట మునిగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ రాయరావు చెరువులో బుధవారం జరిగిటటింది. ఎస్సై లింగం కథనం ప్రకారం... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహదేవపురం కాలనీకి చెందిన బెల్లం నాగేశ్వరరావుకు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు బెల్లం మనీష్(19) చదువుకుంటున్నాడని తెలిపారు. బుధవారం రోజుమాదిరిగానే కాలేజీకి వెళ్తున్నానని చెప్పి స్నేహితులతో కలిసి నర్సాపూర్ రాయల్ చెరువుకు వచ్చాడని చెప్పారు. అక్కడ స్నేహితులతో మద్యం తాగి రాయరావు చెరువు తూము వద్ద కూర్చుని ఉండగా ప్రమాదవశాత్తున మనీష్ చెరువులో పడి నీట మునిగిపోయాడని తెలిపారు. పోలీసులు గజ ఈతగాళ్లతో వెతికించగా మనీష్ మృతదేహం లభించింది. స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు వచ్చి చూడగా మనీష్ శవమై కనిపించాడని తెలిపారు. మనీస్ మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో ఉంచారు. మృతుడి తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు. కొడుకు మృతిపై విచారణ జరిపి న్యాయం చేయాలని తండ్రి నాగేశ్వరావు కోరారు.

మారుతినగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

3 బైకులు, 1 కారు దగ్ధం

సిద్ధిపేట అర్బన్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాదంలో 3 బైకులు, 1 కారు దగ్ధమైంది. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మారుతినగర్‌లో నివాసం ఉంటున్న కొబ్బరి కాయల వ్యాపారి ఇంటికి తాళం వేసి పై అంతస్తులో నిద్రిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారి మంటల చెలరేగి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదంలో 3 బైకులు, 1 కారు దగ్ధమైందని తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణానష్టం జరగలేదన్నారు. అగ్నిప్రమాదం విషయాన్ని అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు స్వాధీనం :

స్వాధీనం చేసుకున్న మట్టి టిప్పర్లు

గుమ్మడిదల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని ఓ వెంచర్‌లోకి విచ్చలవిడిగా అక్రమ మట్టి టిప్పర్లతో ఇతర ప్రాంతాల నుండి యథేచ్ఛగా రాత్రి వేళల్లో మట్టి దందా వ్యాపారం నిర్వహిస్తూ వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తూ ఇస్తానుసారంగా కొందరు బడా వ్యాపారవేత్తలు సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం రాత్రి వేళల్ల

కొత్తగా ఏర్పాటైనా మున్నూరుకాపు కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్ పటేల్

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ అన్నారు. బుధవారం పట్టణంలో మున్నూరు కాపు కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపు సంఘానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతులు కావాలన్నారు. ఏప్రిల్, మే నెలల్లో హైదరాబాదులో మున్నూరు కాపు సంఘం ఘర్షణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటైనా మండల మున్నూరుకాపు కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానిచడంతో పాటు నియామకాలు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బుగుడాల సాయిలు పటేల్. ఉపాధ్యక్షులు గంగన్నగారి సుభాష్ పటేల్, ప్రధాన కార్యదర్శి రాధాకిషన్ పటేల్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య పటేల్, కోశాధికారి రాములు పటేల్, మోహన్, అధిక సంఖ్యలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో అశోక చక్రవర్తి

నారాయణఖేడ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో బుధవారం వివిధ పార్టీల నాయకులతో ఆర్డీవో అశోక చక్రవర్తి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం, కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, బోగస్ ఓటర్ల తొలగింపు వివిధ అంశాలపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం చేయాలని, తద్వారా బోగస్ ఓటర్లు తొలగిపోవడం సులువు అవుతుందని సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీలు వాలందరూ కోరారు. ఓటర్ జాబితాలో ఒకే కుటుంబంకు చెందిన వారందరు ఒకే చోట ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వారి సమావేశంలో ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బిఎస్పి ప్రతినిధులు తహర్ అలీ, రవీందర్ నాయక్, చిరంజీవి, రమేష్ చౌహాన్, అంజా గౌడ్, మల్గొండ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలకు పెంచాలి

-సిఐటియు ప్రధాన కార్యదర్శి సాయిలు



సిఐటియు సాయిలు

నారాయణఖేడ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సిఐటియు ఆశాలు, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి సిఐటియు ప్రధాన కార్యదర్శి జి.సాయిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పంచాయతీ కార్మికులు, ఆశావర్కర్లు సమ్మె చేస్తుంటే మాకు అవకాశం ఇవ్వండి, మీకు మేము 18 వేలకు జీతం పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కార్మికులు, ఆశా వర్కర్లు నమ్మి ఓట్లు వేసిన తర్వాత అధికారంలోకి రాగానే వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఒంటెత్తు పోకడలకు ప్రభుత్వం పోతుందని, తమ సమస్యలపై ఉద్యమాలు చేస్తుంటే గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా నిరంకుశ వైఖరితో ముందస్తుగా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ఇదేనా ప్రజా పరిపాలన అంటే అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఈ పరిపాలనను మార్చుకోవాలని కార్మికులకు, ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనియెడల రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్, నాయకులు సతీష్, ఎల్లయ్య, బాలప్ప, జనాబాయి, కృష్ణవేణి, పుణ్యమ్మ, విజయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోగల పౌర సరఫరాల దుకాణంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితాపై సమీక్ష

పటాన్‌చెరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్ష సమావేశం బుధవారం రోజున నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని పటాన్ చెరు సహాయ ఓటరు నమోదు అధికారి, మండల తహసీల్దార్ రంగారావు కోరారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో 18 ఏళ్లు నిండిన నూతన ఓటర్లు నమోదు చేసి, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, తప్పొప్పుల సవరణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ సమీక్ష లో తెలిపారు. అలాగే ఈ సమావేశంలో ప్రతి పోలింగ్ బూతునకు ఒక బూతు లెవల్ సహాయకులను నియమించవలసిందిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్షన్ డిటి సంతోష్ కుమార్, పటాన్ చెరు డిటి కార్తీక్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ పటాన్ చేరు పట్టణ అధ్యక్షులు కొల్కురి నరసింహారెడ్డి, బిజెపి పార్టీ నుండి శివకుమార్, బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్, టిడిపి పార్టీ మైనారిటీ ప్రెసిడెంట్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘ నాయకులను విడుదల చేయాలి

సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరింకల మల్లేశం

మెదక్ అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

సిపిఎం నాయకులపై, హెచ్‌సియు విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ చౌరస్తా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరింకల మల్లేశం మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను వేలం పాట వేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మాది ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిరసనలు చేయకుండా సిపిఎం నాయకులను, విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయించి జైల్లో పెడుతుందన్నారు. యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎర్రం నవీన్‌ను జైల్లో పెట్టారన్నారు. వెంటనే నవీన్‌ను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులపై విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఏడో గ్యారంటీగా ప్రజాసామాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం నిరసనలు తెలుపకుండా నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యూనివర్సిటీ భూములను లాక్కోవడం దారుణమన్నారు. భావితరాలకు కాపాడాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తూ యూనివర్సిటీ అభివృద్ధికి గండి కొడుతుందన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడాలని విద్యార్థులు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీభూములను ప్రైవేట్ సంస్థలకు వేలంపాటవేసి అప్పగించడాన్ని విరమించుకోవాలని, యూనివర్సిటీ భూములను యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి సంఘ నాయకులను సిపిఎం నాయకులు వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున యూనివర్సిటీ విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అజయ్, సంతోష్, షౌకత్, నాగమణి, దాసు, భాను సత్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ సన్నబియ్యం అందజేత

-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ లోని పోస్టాఫీస్ సమీపంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా జాయింట్ కలెక్టర్ నగేశ్, ఆర్డీఓ రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఆర్ఐ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోళ్లు సన్నబియ్యం తినాలనే ముఖ్యలక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్‌లు దాయర రాజలింగం, లక్ష్మీనారాయణ గౌడ్, రాగి అశోక్, దొంతి లక్ష్మీ ముత్యంగౌడ్, గోదల సాయి, దుర్గప్రసాద్, సమీ, బొద్దుల క్రిష్ణ, నాయకులు లల్లూ, గూడూరి శంకర్, దేవులా, గాడి రమేశ్, నాగరాజు, బట్టి సాయి, అశోక్, ఎం.డి. సూఫి, ముజాం బిల్, మైసన్, అబ్బు, సాదిక్, కొండ శ్రీను, ప్రవీణ్, సుభాష్ చంద్రబోస్, చింతల శ్రీనివాస్, శివరామక్రిష్ణ, గంట రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులు మెడ విరుపు తెగులుకు నివారణ చర్యలు చేపట్టాలి

కొల్చారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: వరి పొలాల్లో మెడ విరుపు తెగులుకు నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి అన్నారు. బుధవవారం నాయినిజలాల్‌పూర్ గ్రామంలోని వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో శ్వేతకుమారి మాట్లాడుతూ మెడ విరుపు తెగులు లక్షణాలు.. ఈనిన దశలో మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి కంకులలోని పోషకాలు అందకపోవడం వల్ల మెడలు విరిగి వేలాడుతుంటాయని, తద్వారా గింజలు తాలుపోతాయన్నారు. మెడ విరుపు తెగులు ఆశించడానికి ప్రధాన కారకాలు.. నత్రజని అధిక మోతాదులో వాడటం, రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెల్సియస్ కన్న తగ్గినపుడు, పగటి ఉష్ణోగ్రతలు 25-30 డిగ్రీల సెల్సియస్ ఉన్నప్పుడు, గాలిలో తేమశాతం 90కన్నా ఎక్కువ, జల్లులు, మబ్బులో కూడిన వాతావరణం, వారం రోజుల పాటు మంచు కురవటం, పొలంలో, పొలం గట్లపైన గడ్డిజాతి కలుపు మొక్కలు ఉండటం అగ్గి తెగులు వ్యాప్తి చెందటానికి చాలా దోహదం చేస్తాయని వివరించారు. సొరణ చర్యలు.. అధిక నత్రజనిని వాడకాన్ని నివారించాలని, పైరుపై తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. తెగులు ఉధృతి ఎక్కువైనప్పుడు, నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి పికోక్సి స్ట్రాబిన్ + ట్రైసైక్లోజోల్ 2 మి.లీ లేదా పికోక్సిస్ట్రోబిన్ + ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి చొప్పున కలుపుకొని ఫిచికారి చేసుకోవాని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: మండలంలో పది పరీక్షలు చివరి రోజు బుధవారంతో ముగిశాయి. పదవతరగతి పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, మడూర్, సూరారం, చందంపేట, ధర్పల్లి, మిర్జాపల్లి, శాలీపేట, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. చివరి రోజు అయిన సాంఘీక శాస్త్రం పరీక్షలను విద్యార్థులు ఉత్సాహంగా రాసి కేరింతలతో పరీక్షా కేంద్రం నుంచి బయటకోచ్చారు.

చలివేంద్రం ప్రారంభం

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటుచేసినట్లు అంతర్జాతీయ మానవహక్కుల జిల్లా అధ్యక్షులు నర్సింలు అన్నారు. బుధవారం మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండల అధ్యక్షులు సీమోన్ సిలారి, రామాయంపేట మండల అధ్యక్షులు సుధాకర్, శివ్వంపేట మండల అధ్యక్షులు ఆనంద్, మడూర్ గ్రామ అధ్యక్షులు శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, మోషే, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే

చిన్నశంకరంపేట,ఏప్రిల్ 2,ప్రభాతవార్త: మెదక్‌లో ఈనెల 4వ తెదీన సూపరింటెండెంట్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు చిన్నశంకరంపేట ట్రాన్స్‌కో ఏఈ దినకర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారానికి ఆధార్ కార్డుతో పాటు, కరెంట్ బిల్లును తిసుకోని వచ్చి గ్రీవెన్స్ డేలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేరెడిగుంటలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

జోగిపేట ఎఎంసి చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి

జోగిపేట ఏప్రిల్ 2, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పథకాన్ని ఈ నెల నుంచి ఆరంభించిందని జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎం.జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేరెడిగుంట గ్రామంలో సన్న బియ్యం పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందోలు ఆర్డీవో పాండు, తహశీల్దారు విష్ణుసాగర్, డిప్యూటి తహశీల్దారు మధుకర్‌రెడ్డి, గ్రామానికిచెందిన ఇంఛార్జ్ రేషన్ డీలర్ తలారి యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివరాజ్‌లు పాల్గొన్నారు.

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు : ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: గ్రామాల్లోని దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి లోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 40వ వార్షికోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు.. వేద పండితులు గిరీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవతమూర్తులకు అభిషేకాలు నిర్వహించి పూలు, కుంకుమలు అర్చనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామి 40వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు తలారి మల్లేశం, మల్లేశం, సంతోష్, పోచయ్య, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

-ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు

కొండాపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని హరిదాస్‌పూర్ గ్రామంలో బుధవారం ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిందన్నారు. ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బంధీగా అమలు చేసి పేదవారికి అందగా ఉంటామన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిత, ఉప తహసీల్దార్ మర్రి ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు నరసింహ రెడ్డి, నర్సింలు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో అందరికి ఆహార భద్రత

-సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: సన్నబియ్యం పంపిణితో పేదల ఆరోగ్య భద్రత కల్గుతుందని సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మొగుడంపల్లి మండలం మన్నాపూర్,న్యాల్‌కల్ మండలం దప్పూర్, కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి గిరిధర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన ప్రతి హామిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్నారన్నారు.ఆయా కార్యక్రమాల్లో ఆర్‌డిఓ పి రామ్‌రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్ ఎంపిడిఓలు సిడిసి చైర్మన్ ముబీన్,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంలింగారెడ్డి, పి నరసింహారెడ్డి, గుండారెడ్డి, రాందాస్, మంకాల్ సుభాష్,వి రాములు, షీకీర్‌అలీ, శంషీర్, పి.నాగిరెడ్డి, జి కిరణ్‌కుమార్‌గౌడ్, ముజామిల్, శ్రీనివాస్‌రెడ్డి, హర్షద్ పటేల్, జమిలాలోద్దిన్ అనిల్,అక్బర్, గోవర్ధన్‌రెడ్డి, గాబ్రేల్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాట

పటాన్‌చెరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ఎల్లగోని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధారాణి పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించడంతో పాటు సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి, భక్తుల సేవకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని వాళ్ళు తెలిపారు.

పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతులపై అవగాహన

పటాన్‌చెరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గనులుక్వారీ పరిశ్రమ కోసం మౌలిక సదుపాయాలు, పేలుడు పదార్థాలు, పేల్చే పద్ధతుల్పపై మే 910 తేదీలలో రెండు రోజుల సాంకేతికతమార్పిడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పేలుడు సాంకేతికతలో పురోగతులు, ఉత్తమ పద్ధతులను అన్వేషించడానికి పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, నిపుణులను ఒక చోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు మేనేజర్లు, బ్లాస్టింగ్ ఇంజనీర్లు, నియంత్రణ సంస్థలు, అమలు చేసే ఏజెన్సీలు, తవ్వకం కాంట్రాక్టర్లు, పేలుడు పదార్థాల తయారీదారులు, ఇన్‌స్ట్రుమెంటేషన్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు తదితరులు జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, అనుభవాలను పంచుకోవడానికి, భారతీయ పరిశ్రమలో బ్లాస్టింగ్ టెక్నిక్‌లను మెరుగుపరచడంపై వ్యూహరచన చేయడానికి ఒక ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం తోడ్పడనుందన్నారు. బ్లాస్ట్ డిజైన్, ఫలితాలలో భూగర్భ శాస్త్రం పాత్ర; పేలుడు పదార్థాలు, ప్రారంభ పరికరాలలో పురోగతి; ఉపరితరంభూగర్భ తవ్వకాల కోసం బ్లాస్ట్ డిజైన్; బ్లాస్ట్ ఫలితాల అంచనా; బ్లాస్టింగ్ఉపశమన వ్యూహాల యొక్క పర్యావరణ ప్రభావాలు; బ్లాస్ట్ నష్టం ముందస్తు అంచనా నియంత్రణ చర్యలు; నీటి కింద బ్లాస్టింగ్ టెక్నాలజీ; పట్టణ వాతావరణంలో బ్లాస్టింగ్ పద్ధతులు అనే అంశాలపై ఈ నిపుణుల మార్గదర్శనం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ప్రఖ్యాత నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొంటారని, వారిలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వేదాల రామ శాస్త్రి; బెంగళూరులోని జాతీయ రాక్ మెకానిక్స్ సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. వెంకటేష్; ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతు; వారణాసిలోని ఐఐటీబనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్‌శర్మ; నాగపూర్ లోని సీఎస్ఐఆర్‌మైనింగ్ఇంధన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాములు; నాగపూర్ విశ్వేశ్వరయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎన్.ఆర్. ఢోటే తదితరులు పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గనులు, క్వారీ పరిశ్రమలలో అత్యాధునిక పరిణామాలపై లోతైన అవగాహన పొందడానికి, బ్లాస్టింగ్ టెక్నాలజీ ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఒక విలువైన అవకాశంగా అభివర్ణించారు.

పాపన్నగౌడ్ చ



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న పూజల హరికృష్ణ

పేదల సంక్షేమమే సిఎం ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి ఏ భోజనం తింటున్నారో ప్రజలు అదే భోజనం తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ సర్కారు ఉచితంగా సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, చింతమడక,నారాయణరావుపేట మండల కేంద్రం తోపాటు కోదండరావుపల్లి, సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 11,12వ వార్డులో బుధవారం రేషన్ దుకాణాలలో కాంగ్రెస్ పార్టీ నాయకు లతో కలిసి లబ్దిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంద పాండు, సాంబమూర్తి, అంజిరెడ్డి, రామచంద్రం, రాజి రెడ్డి, రాజ్‌మహ్మద్, అనిల్‌రెడ్డి, ఎల్లయ్య, రమేష్, మల్లారెడ్డి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అక్కన్నపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. బుధవారం మండలంలోని జనగామ, అంతకపేట, గొల్లకుంట, కేశనాయక్ తండా, రామవరం గ్రామాల్లో గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్ట పడి పండించిన పంటలు దళారులకు అమ్మి నష్టపోవద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ద్వార ఈ కొనుగోళు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు.కార్యక్రమంలో ఎంపిడివో జయంరాం, మండల వ్యవసాయశాఖ అధికారి సుల్తానాబేగం, ఎంపివో మోహన్, ఏపిఎం శ్రీనివాస్, ఏఈవో, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రాయపోల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తుందని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబునాయక్ అన్నారు.బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ఆయన మండల తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ భానుప్రకాష్, నాయకులు కిష్టారెడ్డి, రేషన్ డీలర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల హామీలను అమలు చేయాలి

హుస్నాబాద్ కళాకారుల అధ్యక్షులు తాడూరి సురేష్

అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న కళాకారులు

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలని హుస్నాబాద్ కళాకారుల అధ్యక్షులు తాడూరి సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్ ప్రాంత ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గత ప్రభుత్వం తమకు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ సమస్యలను పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టి సంవత్సరం దాటినా ఇప్పటి వరకు చేయకపోవడాన్ని ఖండించారు. ఇప్పటికైనా వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కళాకారుల ఉపాధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి రవిందర్, కళాకారులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేద్దాం

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 3న సిద్దిపేటలోని శ్రామికభవన్‌లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేద్దామని టిఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం కొమురవెల్లి, ఐనాపూర్, రాంసాగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్మికుల పిల్లల వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేలు కాకుండా కళ్యాణ లక్ష్మీ మాదిరిగా రూ. లక్ష, సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు కుడిక్యాల బాలమోహన్, ఈరి భూమయ్య, మల్లం అంజయ్య, బాలరాజు, కొమ్ము కనకయ్య, గజ్జల సురేందర్, కొంక ఎల్లయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఐటియుసి నేతలు

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నెంబర్ వన్

మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

రామాయంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం రామాయంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. దామరచెరువు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో సుమారు రూ.14.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట పట్టణ, మండల అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని, పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈరోజు ప్రత్యేకంగా 14 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రామాయంపేట పట్టణంలో పది సంవత్సరాల్లో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగినట్లు ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ వార్డులలో సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే పట్టణంలోని మల్లెచెరువు ఆర్సీసీ బీమ్స్ స్థంభాలు ఏర్పాటు చేసి, మెష్ ఫెన్సింగ్‌కు, అలాగే ప్రభుత్వ దవాఖానా నుండి వెంకటేశ్వర కాలనీ, డబుల్ బెడ్‌రూమ్‌కాలనీ వరకు నిర్మాణానికి శంకుస్థాపన, మూడో వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యక్రమంలో లబ్దిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేశారు. అలాగే కళ్యాణలక్ష్మి పథకం కింద మహిళలకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజిని, డిఎం సివిల్ సప్లై సురేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సరాపు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాతరావు, వై. రమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు దేమె యాదగిరి, గజవాడ నాగ రాజు, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, ఎనిశెట్టి అశోక్, అల్లాడి వెంకటి, బైరం కుమార్, చింతల యాదగిరి, అనిల్‌కుమార్, దేవుని రాజుతో పాటు సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేరళ స్కూల్ విద్యార్థికి నవోదయలో సీటు

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5వ తరగతి విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ ఆరవ తరగతి ప్రవేశానికి నవోదయలో సీటు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన విద్యార్థి హర్షవర్ధన్‌ను బుధవారం రోజున పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో ప్రవేశ పరీక్ష జనవరి 18వ తేదీన జరగగా ఇటీవల విడుదలైన ఫలితాలలో విద్యార్థి సీటు సీధించడం సంతోషంగా ఉందన్నారు.విద్యార్థిని అభినందించినవారిలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్ అధ్యాపకులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ తీసుకొండి...

నిజాంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ పొందాలని కళాశాల అధ్యాపకులు రమేష్ కోరారు. బుధవారం నాడు నిజాంపేట మండలలోని చల్మెడ గ్రామంలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతఊ ప్రభుత్వం కళాశాలలో అనుభవం గల అధ్యాపకులతో ఉచిత విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, బస్‌పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, లక్షలాది రూపాయలు చెల్లించి ప్రైవేటు కళాశాలలో చేరవద్దని ప్రభుత్వ కళాశాల ఫలితాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు.

రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్ ర్యాలీ

-ర్యాలీలో పాల్గొన్న చైర్మన్, మాజీ మంత్రి

జహీరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుతూ మాజీ మంత్రి,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టిఎస్ ఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మిల జగ్గారెడ్డి సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ధనలక్ష్మిలు పాల్గొన్నారు. పట్టణంలోని అతిథి గృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బస్టాండ్ మీదుగా ఘర్ దాబా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అమిత్‌షా అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఓటు హక్కు కల్పించిన సమానత్వాన్ని కల్పించిన అంబేద్కర్ దేవుడు అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని బిజెపికి పరిపాలించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రానికి బిజెపి ఎంపిల వల్ల ఒకిగింది శూన్యమన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సంవిధాన్ నినాదాన్ని ఉద్యమంగా గ్రామ గ్రామానికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, పి రామలింగారెడ్డి, హన్మంత్‌రావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, సిడిసి చైర్మన్ మోబిన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్‌అలీ, సామేల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆస్మా, నాయకులు ఉగ్గెల్లి రాములు ముర్జల్, గౌస్‌బాయి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, ఐన్జియుసిఎస్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్, ముర్జల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించాలని ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రముఖులు

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

హెచ్‌సియు భూముల వేలం పాటను ఆపాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : హెచ్‌సియు భూముల వేలం పాటలను ఆపాలని..పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. గచ్చిబౌలిలలోని 400 ఎకరాల యూనివర్శిటీ భూములను వేలం పాట వేయకుండా తక్షణమే అపి విశ్వవిద్యాలయానికి అప్పగించాలన్నారు. భూమిలోకి కార్పోరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతిని జీవ వైవిధ్యం నాశనం అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణారెడ్డి, సాయిలు, మల్లేశం, యాదయ్య, రాజు, మల్లేశం, నరేష్, భరత్‌కుమార్, లెనిన్ రాజ్, చందు, సాయి,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, గురువులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని కొమురవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ జాగృతిక దివాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏవైనా అనివార్య కారణాలతో మార్కులు తక్కువగా వచ్చిన ఫెయిల్ అయిన మనోధైర్యంతో ఉండాలని క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడొద్దన్నారు. సునిత విలియమ్స్‌ను ఆదర్శంగా తీసుకొని కొత్త, కొత్త పథకాలకు వ్యూహాలు నిర్మించాలన్నారు. సునిత విలియమ్స్ తిరిగి వచ్చిన శుభ సందర్భంగా పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు భోజనం సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రమేష్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక పరమైన పనులకు స్వస్తి పలుకుతాం

-ఎంపిడిఓకు పంచాయితీ కార్యదర్శుల వినతి

కంగ్టి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: నిధుల కొరత మూలంగా ఏప్రిల్ 1వ తారీఖు నుంచి ఆర్థిక పరమైన పనులకు స్వస్తి పలుకుతూ ఆర్థిక భారం లేని పనులు చేస్తామని పంచాయితీ కార్యదర్శులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంఓలని 33 గ్రామ పంచాయితీల కార్యదర్శులు ఎంపిడిఓకు వినతి పత్రం అందచేశారు.

ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ వేసతి కాలం ప్రారంభమైనందున నీటి ఎద్దడి నెలకొంటోందని, నిధులేమితో ఆర్థిక పరమైన పనులు చేయలేమని వారు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులకు విషయాన్ని వివరించాలని కార్యదర్శులకు ఎంపిడిఓతో వినతి చేశారు. 50వేల నుంఇ 2 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశామని, చేసిన పనులకు బిల్లులు రానందున ప్రతి పంచాయితీ కార్యదర్శి ఆర్థికంగా ఇబ్బందుల్లో కూరుకుపోయి ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓకు వినతి చేశారు.

పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ చైర్మన్ మంజుల అన్నారు. జిల్లా కేంద్రంలోని పాపన్నగౌడ్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో 315 వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాపన్నగౌడ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కౌన్సిలర్లు సాయి. వినోద్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లాల్, నాయకులు శ్రీనివాస్, సునీల్, సత్యంగౌడ్, నారాయణ, గుండు శ్రీను, బాలరాజు, రాజు, మల్లేశం, అనిల్, నర్సింలు, రాజేశం, హరి, ప్రకాష్ పాల్గొన్నారు.

సర్వార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళులు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315 వర్ధంతి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆశయ సాధనకు యువత ముందుకు సాగాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్నగౌడ్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, అంజయ్య, బిక్షపతి, సాంబమూర్తి, లక్ష్మీ, రజిని, రాజిరెడ్డి,రాకేష్ యాదవ్, అనిల్‌రెడ్డి, బాలయ్య, సందీప్, యాదగిరి, వహీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళు లర్పిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని నూతన గౌడ కమిటీ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315 వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజుగౌడ్ మాట్లాడుతూ పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో నూతన గౌడ కమిటీ ప్రతినిధులు బత్తిని యాదగిరిగౌడ్, దొడ్ల విష్ణు మూర్తిగౌడ్, ముత్యం పరుశురాములుగౌడ్, శివలింగు రమేష్‌గౌడ్, బత్తిని నర్సింలుగౌడ్, స్వామిగౌడ్, వెంకట్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, నర్సింలుగౌడ్, కరుణాకర్‌గౌడ్, నర్సింలుగౌడ్, వెంకటేష్‌గౌడ్, బాలనర్సుగౌడ్, శేఖర్‌గౌడ్, చంద్రగౌడ్,స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో...

నిజాంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన వాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బజార్ సిద్దగౌడ్, బాలరాజుగౌడ్, చిన్న అంజాగౌడ్, బాలగౌడ్, కొండగౌడ్, రంజిత్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, రాజుగౌడ్, చంద్రకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెడ విరుపు తెగులుపై అవగాహన

కొల్చారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేటలో వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వరిలో మెడ విరుపు తెగులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పైరుపై తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ఐసోప్రోథయోలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. తెగులు ఉధృతి ఎక్కువైనప్పుడు, నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి పికోక్సి స్ట్రాబిన్ + ట్రైసైక్లోజోల్ 2 మి.లీ లేదా పికోక్సిస్ట్రోబిన్ + ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటరు నీటికి చొప్పున కలుపుకొని ఫిచికారి చేసుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత

రాయపోల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త : ఇటీవల అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా, అలాగే తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్లా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారుక్‌హుస్సేన్ బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, నాయకులు చింతకింది మంజూర్,ఇప్ప దయాకర్ తదితరులు పాల్గొన్నారు

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత సన్న బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ సర్కార్

చిన్నకోడూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : తెల్లరేషన్ కార్డులో పేరుఉన్న ప్రతివ్యక్తి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని డిసిసి ఎస్సీ సెల్ నాయకులు మిట్టపల్లి కనకరాజు, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకటేష్, వాసరి మల్లేశం అన్నారు. చిన్నకోడూరులో బుధవారం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు బియ్యం అందజేసి వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రాష్ట్రంలో పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేష్,రేషన్ డీలరు యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

తెల్ల రేషన్‌కార్డు ఉన్న పేదల కడుపు నింపేందుకే ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ నిర్ణయం అద్భుతమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి మహేష్, కోనేటీ కర్ణాకర్, జేరిపోతుల బాబు, మల్యాల శ్రీను, జేరిపోతుల రాజేందర్,గౌరబోయిన స్వామి, ఎండి. సలీం, కొలను గణేష్, రాజు, పరకపల్లి ఆశోక్, రాజయ్య, యాదగిరి, రేష్ డీలర్లు యూసుఫ్, చంద్రయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని ఇబ్రహీంనగర్‌లో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతం శ్రీనివాస్, యాదగిరి, డీలర్ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నంగునూరులో...

నంగునూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఆర్ఐ లింగ మూర్తితో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్‌సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. రేషన్‌షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద

ఎలుగోయిలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి

రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆర్‌డిఓ

మనూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : మండలంలోని ఎల్‌గోయి గ్రామంలో బుధవారం ఆర్‌డిఓ అశోకచక్రవర్తి రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తారని, ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ దిగంబర్‌రెడ్డి, రేషన్ డీలర్ అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సురేష్‌నాయక్

మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ సురేష్‌నాయక్‌ను అరెస్టు చేసిన పోలీసులు

కంది, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వందలాది జేసిబిలతో పర్యావరణాన్ని నాశనం చేస్తున్న చర్యలను ఖండిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు నిరసన తెలుపుతున్న దృశ్యాలను సోషల్ మీడియా వాట్సాప్ స్టేటస్‌ల పెట్టినందుకు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్‌నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసుఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి రివాజుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అరెస్టులు చేసినా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా పోరాడుతామని, జేసిబిలతో పర్యవరణాన్ని నాశనం చేయడం తగదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తన అరాచక పాలనను ఇకనైనా స్వస్తి పలికాలని సురేష్‌నాయక్ హితువు పలికారు.

బిఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా ఆదర్శ్‌రెడ్డి

మాజీ సిఎం చంద్రశేఖర్‌రావుతో వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిని నియమిస్తూ మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బుధవారం నియామక పత్రం అంద చేశారు. ఈ నెల 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్ హౌజ్‌లో బుధవారం మాజీ సిఎం కేసిఆర్ మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీష్ రావు తదితర నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

హెచ్‌సియు భూములు అమ్మవద్దు : బిఆర్ఎస్

ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కంగ్టి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: హెచ్‌సియు భూముల అమ్మవద్దంటూ డిమాండ్ చేసిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడం తగదని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు. బుధవారం మండలంలోని తడకల్ గ్రామంలో విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా బిఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువత మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ కురుమ మాట్లాడుతూ గతంలో ఏఎంజె సంస్థకు భూమిని లీజుకు ఇవ్వడం జరిగిందని, ఈ సంస్థ సదరు భూమిలో అభివృద్ధి పనులు నిర్వహించకుండా కాలయాపన చేసి వదిలేసిందని, అందుకు సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా హెచ్‌సియుకు అప్పచెప్పాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడు పనులకు పోకుండా అనాలోచిత ఆలోచనలకు స్వస్తిపలకాలని హితువు పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నవనాథ్ పాటిల్, మంగేష్ పటేల్, అభిషేక్, మహేష్, లాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1లో ర్యాంక్ సాధించిన యువకుడికి సన్మానం

సదాశివపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: గ్రూప్-1 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 26వ జనరల్ ర్యాంక్ సాధించిన సంగారెడ్డికిచెందిన విశ్రాంత ఎంఈఓ అంజయ్య కుమార్తె కె.పూజాయాదవ్‌ను ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి అధ్యక్షుడు, మోటివేటర్ శిక్షకులు కొంక రాజేశ్వర్, సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సలహాదారు అన్నిశెట్టి జయప్రకాష్ బుధవారం అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

టేక్మాల్‌లో సన్న బియ్యం పథకం ప్రారంభం

టేక్మాల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రంలో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పథకాన్ని బుధవారం తహసీల్దార్ తులసిరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ ప్రారంబింఛారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పేదలకు సన్న బియ్యం ఇస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ మెదక్ జిల్లా సభ్యులు ఎస్ మల్లారెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, ఆకులపల్లి పాపయ్య, సుధాకర్ సార్, ఆశిలి సాగర్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ మజార్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, సూపరింటెండెంట్, శివ మల్లయ్య, సల్ల అనిల్, దండు కాంతం, ఎన్ ఎస్ యు ఐ టేక్మాల్ మండల అధ్యక్షులు అడివయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి శేషు గౌడ్ తదితరులున్నారు.

టేక్మాల్‌లో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నిర్మించిన రెండేళ్లకే.. పెచ్చులూడిన వంతెన

చోద్యం చూస్తున్న అర్ అండ్ బి శాఖ

టేక్మాల్ వంతెనపై పెచ్చులూడుతు, ఇనుప చువ్వలు తెలిన దృశ్యం

టేక్మాల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: వంతెన నిర్మించిన రెండేళ్లకే.. వందేళ్లు నిండినట్టు పెచ్చులూడి పోయి ఇనుప,చువ్వలు తేలి నాణ్యతను నగుబాట్లు చేస్తున్న వైనం ఇది. పాలకుల నిర్లక్ష్యమో..లేక అధికారులు అలసత్వం తెలియదు కానీ లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన వంతెన మూడు నాళ్ల ముచ్చటగా మారి ప్రజాధనాన్ని బూడిదలో పోసిన పన్నీరుల చేస్తున్న వైనం టేక్మాల్ మండల పరిధిలోని పాల్వంచ, టేక్మాల్ మధ్యగల గుండు వాగు పై నిర్మించిన వంతెన తీరును చూస్తే ఇట్టే అర్థమవుతుంది. రోడ్లు భవనాల నిర్మాణాల శాఖ పనితీరు పూర్తిగా అధ్వానంగా మారింది. తూతూ మంత్రంగా పర్యవేక్షణ జరిపి మామూళ్ల మత్తులో పనులు చేయిస్తున్నారో లేక నిర్లక్ష్యంతో పనులు చేయిస్తూ మమ అనిపిస్తున్నారో వారికే తెలియాలి. ప్రభుత్వం పనులు చేపడితే అది అందరికి మేలు జరిగేలా ఉండాలి. కానీ అర్ అండ్ బి అధికారుల నిర్వాకం చూస్తే.. గుండువాగుపై ఉన్న పాత వంతెనకు కొత్తపూత పూసి రెండేళ్లయింది. కాగా అప్పుడే వంతెనకు ఆయుష్షు నిండినట్లు పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలి వారి పనితీరు ప్యాచ్ వర్క్ పేరుతో గుండు వాగుపై ఉన్న వంతెన నిర్మాణం పనులు నగుబాటును తెస్తున్నాయి. టేక్మాల్ మీదుగా వెళ్లే రహదారిపై నుంచి గుండు వాగు ప్రవాహం పెద్దగా పారడం కారణంగా రాకపోకలు బంద్ చేస్తారు. కాగా 16 కిలోమీటర్ల దూరంలోంచి ప్రవహిస్తున్న గుండువాగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. వంతెనపై నుంచి వరద నీరు వెళ్లి పూర్తిగా టేక్మాల్ పల్వంచ మధ్య గల వంతెన ప్రమాదస్థాయికి చేరుకుంటుంది. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెన పనులు నాణ్యత లోపించడంతోపాటు సరైన ఎత్తు పెంచక పోవడంతో ఆ నిధులన్నీ గుండార్పణం అయినట్లేనంటు వాహనచోదకులు, ప్రజలు మండిపడుతున్నారు. సంబంధీత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ వ్యయం వృధా అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆర్ అండ్ బి ఎఈ వివరణ...

టేక్మాల్ మండల ఆర్ అండ్ బి ఎఈ రవి కుమార్‌ను వివరణ కోరగా ఆ వంతెన నిర్మాణం చేసేటప్పుడు తాను ఇక్కడ లేనని, తెలుసుకొని చెప్తానన్నారు. వంతెనను పరిశీలించి, నిర్మించి రెండేళ్లయితే సంబంధీత కాంట్రాక్టర్‌తో మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

పావన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఘన నివాళి

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : పట్టణంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315వ వర్ధంతిని బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్, నాయకులు పెద్ద రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రోడ్డులో గల సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, బిజెపి మండల అధ్యక్షుడు నీలినాగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, బోర్ వెల్ రామ్‌రెడ్డి, నాయకులు వేణు, దాసు, రాములునాయక్, ఆంజనేయులు గౌడ్, మహేందర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన

సిర్గాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: సైబర్ నేరాలపై, వ్యక్తిత్వ వికాసంపై బుధవారం సిర్గాపూర్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత, విద్యార్థులు సెల్‌ఫోన్‌ల వాడకాన్ని అత్యవసరమైతేనే వినియోగించాలని, గుర్తు తెలియని వారితో అతిగా మాట్లాడవద్దని, తమ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనే పంచుకోకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

యువత సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: యువత సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ అన్నారు. బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు 2,3,4ల ఆధ్వర్యంలో కలాబగోర్, చింతపల్లి, అంగడిపేట గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల సమావేశాల్లో 6వ రోజు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవి, రాజలింగంలు హాజరై యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వారితో సెల్‌ఫోన్‌లో అతిగా మాట్లాడవద్దని, తమ వివరాలను (బ్యాంక్, ఆదర్‌కార్డు, ఓటిపి తదితర) పంచుకోవద్దని, లింక్‌లపై క్లిక్ చేయవద్దన్నారు. సైబన్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. బెట్టింగ్ యాప్‌లతో కలిగే అనర్థాతలపై వివరించారు. కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ రవి, ఎస్ఐ సర్దార్, వెంకటేష్, ఉదయ్, శిరీష భవాని, మహేష్, మమిళా న్యాయ సేవ సదన్ ప్రధాన నిర్వాహకులు కృపా వర్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ్ కుమార్,డాక్టర్ వాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాల గురించి, బెట్టింగ్ యాప్స్ గురించి ప్రజలు మోసపోతున్నారని వివరించారు. ముఖ్యంగా యువత ఐపిఎల్‌లో బెట్టింగ్ పెట్టి చాలా మంది మోసపోయి డబ్బులను కోల్పోతున్నారన్నారు. గుర్తుతెలియని లింకులను ఓపెన్ చేయవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొల్చారం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్లి రాములు కొన్ని రోజుల క్రితం కరెంటు స్తంభం విరిగి మీద పడడంతో రెండు కాళ్లు విరిగి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్(గజిని) బుధవారం వెంకటాపూర్‌లో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నర్సింలు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, కొమ్ముల రాజాగౌడ్, నెల్లి కిష్టయ్య, శేకులు, నగేష్ తదితరులు ఉన్నారు.

గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

నారాయణఖేడ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త: స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో నెల రోజుల పాటు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నారాయణఖేడ్ ప్రాంతంలోని డ్వాక్రా గ్రూపు సభ్యులకు, 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు వారికి అవకాశముందని తెలిపారు. మహిళలు ఇట్టి ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రేషన్ కార్డ్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, నాలుగు ఫొటోలు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 704446956, 9490129839 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

ఖమ్మంపల్లిలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖమ్మపల్లిలో సన్నబియ్యం పంపిణీ

మునిపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఖమ్మంపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన ప్రతి హామిని అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గుడ్డు పటేల్, మల్లన్న, పాండు, రాజు, సురేష్, వేమరెడ్డి, ఇంతియాజ్, మౌలానా, ఫెరోజ్, ఖలీల్, నర్సింలు, శ్రీనివాస్, నగేష్, మునీర్, మహేష్, జమీర్, మల్లేశం, కాలేద్, రాములు, బస్వరాజ్ తదితరుపేదలలు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో...

రామచంద్రాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ ఎస్ఎన్ కాలనీలోని రేషన్‌దుకాణంలో బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, నాయకులు పరమేశ్ యాదవ్, పర్స శ్యామ్‌రావు,ఐలేష్ రాజు, ముమీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో...

అల్లాదుర్గంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి

అల్లాదుర్గం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బుధవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిశేషారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మిశేషారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన ప్రతి హామిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఆర్ఐ శరణప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, మండల రేషల్ డీలర్ల సంఘ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, నాయకులు నరసింహారెడ్డి, సదానందం, బాల్‌రాజ్, శశిధర్‌రెడ్డి, అభిలాష్,బాలకిషన్, జైపాల్, ప్రభు, బేతయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

దాడి చేయించిన నిర్మాతను అరెస్టు చేయాలి

-జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌కు వినతి

పుల్‌కల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: జోగిపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె సంజీవయ్య, సంజీవయ్య కుమారుడు క్రాంతి, సోదరుడు బాలయ్యలపై హత్యాయత్నం చేసిన సిని నిర్మాత వెంటక మురళీకృష్ణపై నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల బుధవారం జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌ను హైద్రాబాద్‌లోని కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంఆ తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, బాధితులు పల్లె సంజీవయ్య, జిల్లా నాయకులు వీరిశెట్టి, ఇబ్రహిం, దాసరి రవీందర్‌లు మాట్లాడుతూ ఫిర్యాదును అందుకున్న సునీల్‌కుమార్ వెంటనే స్పందిస్తూ సంగారెడ్డి జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్‌తో ఫోన్‌లో మాట్లాడి పిఓపి యాక్ట్ ఎందుకు పెట్టలేదని,తక్షణమే పిఓపి యాక్ట్ పెట్టి వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించినట్లు వివరించారు.



జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

బియ్యం కేంద్రానివి-పేరు రాష్ట్రానికా!

-రేషన్ షాప్ వద్ద నరేంద్రమోది ఫోటో పెట్టాలి.. బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: సొమ్మొక్కరిది సోకొకరిది అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి అన్నారు. బుధవారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని బిహెచ్ఈఎల్‌లోని రేషన్ దుకాణాన్ని గోదావరి అంజిరెడ్డి పరిశీలించి సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి అందచేస్తున్న 6 కిలోల బియ్యంలో 5 కిలలో బియ్యం కేంద్ర ప్రభుత్వం వాటా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా ఒక కిలో ఉందని గుర్తుచేశారు. 1 కిలోబియ్యం అందిస్తూ ప్రచారాన్ని మాత్రం బారెడుగా చేసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రేషన్ దుకాణం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోది చిత్రపటాన్ని ఉంచాలని డిమాండ్ చేశారు. గోదాముల్లో గోనె సంచి బరువుతో కూడిన బియ్యం సరఫరా చేస్తుండటంతో డీలర్‌లు కిలో నుంచి రెండు కిలలో బియ్యం నష్టపోవాల్సి వస్తోందని, అందుకు డీలర్లు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్, పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌గౌడ్, వీరేష్, ఆనంద్, కార్యకర్తలు కృష్ణారెడ్డి, కృష్ణమూర్తిచారి, యాదగిరి, రాజురెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నందరెడ్డి పాల్గొన్నారు.

బిహెచ్ఈఎల్‌లో రేషన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న

సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని జరుపుకుంటున్న గౌడ్ సంఘం నేతలు

పెద్దాపూర్‌లో పాపన్నగౌడ్ వర్ధంతి

సదాశివపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దాపూర్‌లో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వచ్చే సంవత్సరం వర్ధంతి లోపు పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించే దిశగా అడుగులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని సంఘం బాధ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అంజయ్య, కోడూరు శ్రీశైలం, డి.కృష్ణగౌడ్, కె.సత్యనారాయణగౌడ్, రంగని అంజనేయులుగౌడ్, మల్లేశంగౌడ్,పి.జనార్ధన్‌గౌడ్, చించల్పేట చంద్రగౌడ్, చించల్పేట శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, రంగని నరేష్‌గౌడ్, గోవిందపురం ప్రసాద్‌గౌడ్, సోమయ్య, ప్రకాష్, మహేష్‌గౌడ్, మాసాగౌడ్, ఆలకి బాలయ్య, పిట్టకళ్ల లింగమయ్య పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో అన్నదానం

చౌటకూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర ఆలయంలో బుధవారం అన్నదాన విరతణ చేశారు. ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు ముగిశాక భక్తులకు అన్నదానం చేయడం ఆచారంగా వస్తోంది. ఇందులో భాగంగా బుధవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి అధ్యక్షులు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి తనయుడు వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం స్వీకరించేందుకు గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాలనుంచి భక్తులు చేరుకుని ఆలయంలో పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మాజీ సీడిసి చైర్మన్ భూంరెడ్డి సభాష్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ భూంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటి మాజీ చైర్మన్ భూంరెడ్డి లక్ష్మారెడ్డి, నాయకులు ఎల్ వీరారెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, కొల్కూరి మొగులయ్య, మంగలి చెన్నయ్య, ఎల్ఐసి వీరన్న, నరేందర్ గౌడ్, పల్లె ప్రభు కుమార్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయోధ్యకు పాదయాత్ర

నాగల్‌గిద్ధ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్‌లోని ఆయోధ్యలో కొలువై వున్న ఆయోధ్య శ్రీరామచంద్రమూర్తిని దర్శించుకునేందుకు మండలం నుంచి భక్తులు కాలినడకన బుధవారం బయలుదేరారు. నాగల్‌గిద్ధలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులు వీడ్కోలు పలుకగా భక్తులు శ్రీరామ జయరామ జయ జయ రామ నామస్మరణ చేస్తూ సురేష్‌శాటిల్ ఆధ్వర్యంలో అయోధ్యకు పయనమయ్యారు.

సెల్‌ఫోన్‌లు అందచేసిన డిఎస్‌పి

పోలీసు ఠాణాలో సెల్‌ఫోన్‌లు అందచేస్తున్న డిఎస్‌పి ప్రసన్నకుమార్

పాపన్నపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: పాపన్నపేట పోలీసు ఠాణా పరిధిలో చోరికి గురైన, పోగొట్టుకున్న 22 సెల్‌ఫోన్‌లను గుర్తించి బుధవారం బాధితులకు అందచేశారు. పోలీసు ఠాణాలో డిఎస్‌పి ప్రసన్నకుమార్ బాధితులకు సెల్‌ఫోన్‌లను అందచేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ద్వార 22 మొబైల్ ఫోన్‌లను గుర్తించి బాధితులకు అందచేశామన్నారు. ఫోన్‌లు పోయిన వెంటనే పోలీస్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్ ఇ